# గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలు
## మోడల్ పేపర్
### కేటగిరీ – 1 ఉద్యోగాలు

సమయం: 2 గం.30 ని. | మార్కులు: 150

### పార్టు - ఎ

**1.** కింది సంఖ్యా శ్రేణిలో లోపించిన సంఖ్య?

7, ...., 7, 17, 63, 309

1) 3 2) 4 3) 5 4) 6

**2.** కింది పటంలో లోపించిన సంఖ్య?




1) 9
2) 1
3) 10
4) 11

**3.** ఒక సంకేత భాషలో MEKLF ను 91782 గా LLLTK ను 88867 గా రాస్తే IQHED ను ఏ విధంగా రాస్తారు?

1) 97854 2) 64521 3) 53410 4) 75632

**4.** ఒక సాధారణ సంవత్సరంలో జనవరి 1 సోమవారం అయితే తర్వాతి సంవత్సరంలో ఏ వారం అవుతుంది?

1) బుధవారం 2) మంగళవారం
3) గురువారం 4) శనివారం

**5.** రాజు క్రికెట్ ఆడుతున్న నగేష్‌ను చూపిస్తూ అతడు 'మా తాత కొడుకు యొక్క కూతురి కొడుకు' అన్నాడు. అయితే నగేష్, రాజుకు ఏమవుతాడు?

1) బాబాయి 2) మేనమామ 3) మేనల్లుడు 4) కొడుకు

**6.** కింది పటంలో త్రిభుజాల సంఖ్య?



1) 16
2) 14
3) 8
4) 12

**7.** ఒక రోజులో ఎన్నిసార్లు గడియారంలోని రెండు ముల్లులు లంబంగా ఉంటాయి?

1) 22 2) 24 3) 44 4) 28

**8.** ఒక వస్తువును 200 శాతం లాభానికి అమ్మితే కొన్నవెల, అమ్మిన వెల నిష్పత్తి ఎంత?

1) 1 : 2 2) 2 : 1 3) 1 : 3 4) 3 : 1

www.eenadupratibha.net

**9.** రూ. 400 కొంత వడ్డీరేటుపై మూడేళ్లలో రూ. 460 అయ్యింది. వడ్డీరేటు 3% తగ్గిస్తే అంతే సొమ్ము మూడేళ్లలో ఎంత మొత్తం అవుతుంది?

1) రూ. 424 2) రూ. 484 3) రూ. 242 4) రూ. 284

**10.** ఒక వ్యక్తి తన వాస్తవ వేగంలో 4/5వ వంతు వేగంతో ప్రయాణించి ఆఫీస్‌కు 6 నిమిషాలు లేటుగా వెళ్లాడు. అయితే వాస్తవంగా అతడు ఆఫీస్‌కు చేరుకోవడానికి పట్టే సమయం ఎంత?

1) 22 నిమిషాలు 2) 24 నిమిషాలు 3) 25 నిమిషాలు 4) 26 నిమిషాలు

**11.** 77, 99, x ల గ.సా.భా, క.సా.గు. వరుసగా 11, 3465 అయితే x కనిష్ఠ విలువ ఎంత?

1) 11 2) 35 3) 45 4) 55

**12.** 5a + 3b : 4a + 7b = 3 : 4 అయితే a : b ఎంత?

1) 9 : 8 2) 7 : 11 3) 8 : 9 4) 11 : 9

**13.** A, B ల వయసులు వరుసగా 40, 60 సంవత్సరాలు. అయితే ఎన్నేళ్ల కిందట వారి వయసుల మధ్య నిష్పత్తి 3 : 5 అవుతుంది?

1) 10 సంవత్సరాలు 2) 20 సంవత్సరాలు 3) 37 సంవత్సరాలు 4) 5 సంవత్సరాలు

**14.** ఒక ఇంటి విలువ రూ. 1,33,100. దానిలో భూమి విలువ రూ. 72,900. భూమి విలువ 10% పెరిగి ఇంటి విలువ 10% తగ్గితే ఎన్నేళ్ల తర్వాత రెండింటి విలువలు సమానమవుతాయి?

1) 2 సంవత్సరాలు 2) 3 సంవత్సరాలు 3) 4 సంవత్సరాలు 4) 1 సంవత్సరాలు

**15.** 2A = x + y + z అవుతూ (A − x) : (A − y) : (A − z) = 1 : 7 : 4 అయ్యేలా x, y, z లు మూడు ధనాత్మక సంఖ్యలయితే x : y : z =

1) 8 : 5 : 11 2) 9 : 4 : 12 3) 11 : 5 : 8 4) 12 : 4 : 9

**16.** ఒక వ్యక్తి తన గడియారాన్ని రూ. 24కు అమ్మినపుడు దాని కొన్నవెలకు సంఖ్యాత్మంగా సమానమైన లాభశాతాన్ని పొందాడు. అయితే ఆ గడియారం కొన్నవెల ఎంత?

1) రూ. 26 2) రూ. 18 3) రూ. 20 4) రూ. 22

**17.** ఒక వ్యక్తి రూ. 2550 ను 4% చక్రవడ్డీకి తీసుకొని రెండు వార్షిక సమాన వాయిదాల్లో చెల్లించాడు. అయితే ప్రతి వాయిదాలో ఎంత మొత్తాన్ని చెల్లించాడు?

1) రూ. 1275 2) రూ. 1283 3) రూ. 1352 4) రూ. 1377

ప్రశ్నలు **(18-20):** ఒక వ్యక్తి కుటుంబానికి అయిన ఖర్చు కింది విధంగా ఉంది. దాని ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**18.** ఆహారం, వైద్యం మొత్తం ఖర్చుల నిష్పత్తి ఎంత?

1) 1 : 2 2) 3 : 1 3) 12 : 5 4) 11 : 5

**19.** ఒక సంవత్సరానికి కుటుంబంపై రూ. 50,000 ఖర్చు చేస్తే దుస్తులకు ఎంత ఖర్చు చేశారు?

1) రూ. 6250  2) రూ. 6500  3) రూ. 7250  4) రూ. 7500

**20.** పై పటంలో వినోదంకు సంబంధించిన సెక్టారు కేంద్రీయ కోణం ఎంత?

1) 15°  2) 10°  3) 36°  4) $12\frac{1}{2}°$

**కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఆంధ్రుల రాజధాని అమరావతి పూర్వనామం ధాన్యకటకం. ఇది ప్రథమాంధ్ర రాజులైన శాతవాహనుల రాజధాని. అమరావతి నగర ప్రస్తావన స్కంద పురాణంలో ఉంది. పంచారామాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ శైవక్షేత్రాన్ని ఎన్నో రాజవంశాలు రాజధానిగా చేసుకొని పరిపాలించాయి. ప్రపంచంలోని బౌద్ధులందరికీ ఆరాధ్య క్షేత్రమైన ఈ నగరంలో క్రీ.శ. 2006లో 'కాలచక్ర' మహాసభలు జరిగాయి. ఇంగ్లండ్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో 'అమరావతి శిల్పకళ' పేరుతో ప్రత్యేక విభాగమే ఉదంటే అమరావతి విశిష్ఠతను మనం అర్థం చేసుకోవచ్చు.

**21.** అమరావతి నగర ప్రస్తావన ఉన్న పురాణం?

1) శివ పురాణం  2) బ్రహ్మాండ పురాణం

3) స్కంద పురాణం  4) వరాహ పురాణం

**22.** అమరావతి పూర్వనామం?

1) అమరారామం  2) ధాన్యకటకం  3) ఐనవోలు  4) ప్రతిష్ఠానపురం

**23.** అమరావతిలో 'కాలచక్ర' మహాసభలు ఎప్పుడు జరిగాయి?

1) క్రీ.శ. 2006  2) క్రీ.శ. 2012  3) క్రీ.శ. 2014  4) క్రీ.శ. 2010

**24.** పంచారామాలు ఏ మతాన్ని ప్రతిబింబించే క్షేత్రాలు?

1) శైవం  2) బౌద్ధం  3) జైనం  4) వైష్ణవ

**25.** అమరావతి మొదట ఎవరి రాజధాని?

1) పల్లవులు  2) చోళులు  3) చాళుక్యులు  4) శాతవాహనులు

**Directions (26-30):** Read the given paragraph and answer the following questions.

I consider myself something of an authority on apologies, because a quick temper has provided me with plenty of opportunities to make them. In one of my earliest memories, my mother is telling me, "don't look at the ground when you say, 'I am sorry'. Hold your head up and look the person in the eye, so he'll know you mean it".

My mother thus conveyed the first principle of successful apology: It must be direct. You must never pretend to be doing something else. You do not leaf through a sheaf of correspondence while apologising to a subordinate after blaming her for a mistake that turned out to be your fault. You do not apologise to a hostess, whose guest of honour you insulted, by sending flowers the next day without mentioning your bad behaviour.

**26.** The author has got many opportunities of apologies because he is:

1) A person who gets angry quickly

2) An amiable person

3) A very forgetful person

4) A very polite person

**27.** A successful way of apology is that it:

1) should not be mixed up with shame

2) should not be mixed up with other activities

3) should be hinted at indirectly to the person concerned

4) should be made casually even when you are busy

**28.** You should apologise for your bad behavior at a party by sending:

1) Flowers to guests of honour

2) Flowers to your hostess with a note of apology

3) Flowers to your hostess after a week

4) Flowers without a note to your hostess

**29.** While apologizing to a subordinate, you must not:

1) Pluck the leaf

2) turnover a new leaf

3) turnover the pages of letters to hide embarrassment

4) shift the leaf from one place to another

**30.** Basing on the passage, the author was a man of ……….

1) easily excited 2) dirty habits 3) chain smoking 4) economy

**31.** Read the following jumbled parts of the sentence.

P: the first film Q: he ever R: that is S: saw

Choose the correct syntax of the sentence from the following.

1) PQRS 2) PRQS 3) RPQS 4) QSRP

**32.** Read the following paragraph with three blanks. Six words are given after the paragraph. Choose the correct combination of words from the options, which can fit the blanks both grammatically and meaningfully.

On its journey from the mountains to the sea, the ……. River, considered by the Hindus to be the ……. Of the goddess Ganga, collects untreated sewage, trash, and an estimated 1.2 billion pounds of …… soft and hard plastic each year.

A) sacred B) dialect C) bonafide D) personification

E) discarded F) jocular

Now, choose the correct option.

1) A, C & E 2) B, D & F 3) A, D & E 4) C, E & F

**33.** Choose the indirect speech of the following sentence.

"If you don't keep quiet I shall shoot you," she said to her in a calm voice.

1) She warned her calmly that she would shoot her if she didn't keep quiet.

2) She said calmly that I shall shoot you if you don't keep quiet.

3) She warned her to shoot if she didn't keep quiet calmly.

4) Calmly she warned her that be quiet or else she will have to shoot her

**34.** Read the sentence to find out the grammatical error or idiomatic error in it.

(Ignore errors of punctuation, if any.)

The first portion (A) / of the book was dull, (B) / the later part (C) / was interesting.(D)

1) A 2) B 3) C 4) D

**35.** Choose the word meaning similar to the word: SCRUTINY

1) Glance 2) Examination 3) Neglect 4) Ignorance

**36.** Choose the word meaning opposite to the word: ECLECTIC

1) Heterogeneous 2) Extensive 3) Dogmatic 4) Selective

**37.** While writing a letter, if you didn't know the recipient's name, how would you close the letter?

1) With love 2) Yours sincerely

3) Yours faithfully 4) Affectionately yours

**38.** Choose the sentence with correct punctuation and capitalization.

1) Jeevan, and I, have had our share of arguments.

2) Jeevan and I, have had our share of arguments.

3) Jeevan and I have had our share of arguments.

4) Jeevan and I have had, our share of arguments.

**39.** Many people hope that Canada can resolve its economic problems.

This sentence has .........

1) a noun clause 2) an adjectival clause

3) an adverbial clause 4) an irregular clause

**40.** While the music played, Rachel sneaked in through the side door.

The sentence above is …………..

1) simple 2) compound

3) complex 4) compound and complex

**41.** UNIVAC ను విస్తరించండి.

1) యూనివర్సల్ ఆటోమేటిక్ కంప్యూటర్ 2) యూనివర్సల్ యారే కంప్యూటర్

3) యూనిక్ ఆటోమేటిక్ కంప్యూటర్ 4) అన్‌వాల్యూడ్ ఆటోమేటిక్ కంప్యూటర్

**42.** కంప్యూటర్ చేసే ప్రాథమిక కార్యకలాపాలు?

1) అంకగణిత పరిక్రియలు 2) తార్కిక పరిక్రియలు

3) నిల్వ, సాపేక్షత 4) అన్నీ

**43.** కంప్యూటర్ చిప్స్‌లోని రెండు ప్రధాన రకాలు?

1) ఎక్స్‌టర్నల్ మెమొరీ చిప్ 2) ప్రైమరీ మెమొరీ చిప్

3) మైక్రోప్రాసెసర్ చిప్ 4) 2, 3

**44.** స్విచింగ్ ఉపకరణాలుగా మైక్రోప్రాసెసర్లను ఏతరం కంప్యూటర్లలో ఉపయోగించారు?

1) మొదటి తరం 2) రెండో తరం 3) మూడో తరం 4) నాలుగో తరం

**45.** మెయిన్‌ఫ్రేమ్, సూపర్ కంప్యూటర్ల మధ్య ప్రధాన తేడా ఏమిటి?

1) మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్ల కంటే సూపర్ కంప్యూటర్లు చాలా పెద్దవి.

2) మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్ల కంటే సూపర్ కంప్యూటర్లు చాలా చిన్నవి.

3) సూపర్ కంప్యూటర్లు కొన్ని ప్రోగ్రాముల్ని సాధ్యమైనంత వేగంగా అమలుచేయడానికి ప్రయత్నిస్తాయి. మెయిన్‌ఫ్రేములు ఏకకాలంలో అనేక ప్రోగ్రాముల్ని నిర్వహించడానికి వాటి శక్తిని వినియోగిస్తాయి.

4) మెయిన్‌ఫ్రేములు కొన్ని ప్రోగ్రాముల్ని సాధ్యమైనంత వేగంగా అమలుచేయడానికి ప్రయత్నిస్తాయి. సూపర్‌కంప్యూటర్లు ఏకకాలంలో అనేక ప్రోగ్రాముల్ని నిర్వహించడానికి వాటి శక్తిని వినియోగిస్తాయి.

**46.** ASCII, EBCDIC లు పేరుపొందిన క్యారెక్టర్ కోడింగ్ వ్యవస్థలు. అయితే EBCDIC అంటే?

1) ఎక్స్‌టెండెడ్ బైనరీ కోడెడ్ డెసిమల్ ఇంటర్‌చేంజ్ కోడ్

2) ఎక్స్‌టెండెడ్ బిట్ కోడ్ డెసిమల్ ఇంటర్‌చేంజ్ కోడ్

3) ఎక్స్‌టెండెడ్ బిట్ కేస్ డెసిమల్ ఇంటర్‌చేంజ్ కోడ్

4) ఎక్స్‌టెండెడ్ బైనరీ కేస్ డెసిమల్ ఇంటర్‌చేంజ్ కోడ్

**47.** కంప్యూటర్ వ్యవస్థకు మెదడుగా దేన్ని పరిగణిస్తారు?

1) ఏఎల్‌యూ 2) మెమొరీ 3) సీపీయూ 4) కంట్రోల్ యూనిట్

**48.** హాక్ అడ్వాన్స్‌డ్ జెట్‌ను పూర్తిస్థాయిలో నడిపిన తొలి మహిళా యుద్ధ విమాన పైలట్ ఎవరు?

1) అవనీ కాంత్ 2) భావనా చతుర్వేది 3) మోహనా సింగ్ 4) కృతికా శర్మ

**49.** 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచినవారు?

1) జాదవ్ పయెంగ్ 2) రాజేంద్ర సింగ్

3) బిందేశ్వర్ పాఠక్ 4) సుందర్‌లాల్ బహుగుణ

**50.** భారత్‌కు గల వాణిజ్య ప్రాధాన్య హోదా (జీఎస్పీ - జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్)ను అమెరికా ఏ రోజు నుంచి రద్దు చేసింది?

1) 2019 మే 5 2) 2019 జూన్ 5 3) 2019 జులై 5 4) 2019 ఆగస్టు 5

**51.** దేశంలో వంద శాతం సేంద్రీయ సేద్యం చేస్తున్న తొలి రాష్ట్రం?

1) కేరళ 2) గోవా 3) ఒడిశా 4) సిక్కిం

**52.** 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఏ థీమ్‌తో నిర్వహించారు?

1) బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ 2) కనెక్టింగ్ పీపుల్ టు నేచర్

3) వన్ ప్లానెట్ కన్స్యూమ్ విత్ కేర్ 4) బీట్ ఎయిర్ పొల్యూషన్

**53.** కార్మిక బలగంపై జాతీయ గణాంక శాఖ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పనుల్లో ఎంత శాతం మంది ఉపాధి పొందుతున్నారు?

1) 25.3% 2) 29.3% 3) 35.3% 4) 39.3%

**54.** రాష్ట్రంలో సహకార డెయిరీలకు పాలు పోసే ప్రతి రైతుకు లీటరుకు ఎంత మొత్తం చొప్పున బోనస్ చెల్లించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయించారు?

1) రూ. 2 2) రూ. 3 3) రూ. 4 4) రూ. 5

**55.** కిందివారిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కానివారు?

1) పాముల పుష్పశ్రీవాణి
2) అంజద్ బాషా షేక్
3) బొత్స సత్యనారాయణ
4) ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్

**56.** విదేశీ ప్రముఖులకు బహూకరించే అత్యున్నత పురస్కారం 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్' ను మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలేహ్ ఎవరికి ప్రదానం చేశారు?

1) రామ్‌నాథ్ కోవింద్
2) నరేంద్ర మోదీ
3) రాజ్‌నాథ్ సింగ్
4) నిర్మలా సీతారామన్

**57.** 'పీఎం కిసాన్ సమ్మాన్ యోజన' పథకం కింద దేశ వ్యాప్తంగా 14.5 కోట్ల మంది రైతులకు ఒక్కొక్కరికి ఏడాదికి ఎంత మొత్తం చొప్పున సాయం అందించాలని కేంద్రం నిర్ణయించింది?

1) రూ. 4 వేలు
2) రూ. 5 వేలు
3) రూ. 6 వేలు
4) రూ. 7 వేలు

**58.** నక్షత్రాలు మెరవడానికి కారణం?

1) కాంతి వివర్తనం
2) కాంతి వక్రీభవనం
3) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం
4) కాంతి పరావర్తనం

**59.** అణుబాంబులో జరిగే చర్య?

1) కేంద్రక విచ్ఛిత్తి
2) అనియంత్రిత కేంద్రక విచ్ఛిత్తి
3) కేంద్రక సంలీనం
4) అనియంత్రిత కేంద్రక సంలీనం

**60.** విద్యుదయస్కాంతాల తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?

1) కఠిన ఇనుము
2) ఉక్కు
3) మెత్తని ఇనుము
4) కోబాల్ట్

**61.** భారత తొలి తరం రాకెట్ ఏది?

1) ఎస్ఎల్‌వీ
2) ఏఎస్ఎల్‌వీ
3) పీఎస్ఎల్‌వీ
4) జీఎస్ఎల్‌వీ

**62.** 'మిస్సైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా' అని ఎవరిని అంటారు?

1) కల్పనా చావ్లా
2) సునీతా విలియమ్స్
3) ముతయ్య వనిత
4) టెస్సీ థామస్

**63.** విటమిన్ - D లోపం వల్ల పెద్దవారిలో కలిగే వ్యాధి?

1) రికెట్స్
2) ఆస్టియోమలాసియా
3) ఆస్టియోపోరోసిస్
4) ఆస్టిస్‌ఫైబ్రోసిస్

**64.** చికెన్‌పాక్స్ (అమ్మవారు) వ్యాధిని కలిగించే వైరస్?

1) వారిసెల్లా జోస్టర్
2) వారియెల్లా వైరస్
3) ఆల్ఫా వైరస్
4) ప్లావి వైరస్

**65.** మానవ అస్థిపంజరంలో స్టెర్నమ్ ఎముక ఏ భాగంలో ఉంటుంది?

1) కపాలం
2) మోకాలు
3) ఛాతి కుహరం
4) మోచేయి

**66.** వంటపాత్రల తయారీకి ఉపయోగపడే ఇత్తడి ఏ లోహాల మిశ్రమం?

1) రాగి, జింక్
2) రాగి, ఇనుము
3) రాగి, అల్యూమినియం
4) ఇనుము, స్టీలు

**67.** రసాయనాల రాజు (కింగ్ ఆఫ్ ద కెమికల్స్) అని దేన్ని పిలుస్తారు?

1) హైడ్రోక్లోరిక్ ఆమ్లం 2) సల్ఫ్యూరిక్ ఆమ్లం 3) పాదరసం 4) పెట్రోల్

**68.** కిందివాటిలో 'అదృశ్య హంతకి' అని దేన్ని పిలుస్తారు?

1) జల కాలుష్యం 2) వాయు కాలుష్యం

3) ధ్వని కాలుష్యం 4) వ్యర్థ కాలుష్యం

**69.** కిందివాటిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగం కానిది?

1) అంతర్జాతీయ శాంతి, న్యాయం, బలీయమైన సంస్థలు

2) అందరికీ నాణ్యమైన విద్యను అందించడం

3) స్వచ్ఛమైన మంచినీరు - పారిశుద్ధ్యం

4) ఎయిడ్స్, మలేరియా వ్యాధులను నిర్మూలించడం

**70.** ఐక్యరాజ్య సమితి పర్యావరణంతో కూడిన విద్య అవసరాన్ని గుర్తించి 'సుస్థిరాభివృద్ధి కోసం విద్య దశాబ్దం'ను ఎప్పుడు ప్రకటించింది?

1) 2000 - 2010 2) 2005 - 2015

3) 2010 - 2020 4) 2020 - 2030

**71.** పర్యావరణంగా పిలుస్తున్న 'ఎన్విరాన్' అనే పదం ఏ భాషకు చెందింది?

1) గ్రీకు 2) ఫ్రెంచ్ 3) లాటిన్ 4) స్పానిష్

**72.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) 1986లో జాతీయ పర్యావరణ చట్టం అమల్లోకి వచ్చింది.

బి) ఇండియాలో బయోస్ఫియర్‌లను 1986లో ప్రారంభించారు.

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి సరైనవి 4) ఏదీకాదు

**73.** వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యంపై ప్రపంచంలో మొదటి పృథ్వీ సదస్సు (Earth Summit) ను ఎప్పుడు నిర్వహించారు?

1) 1992 జూన్ 2) 1992 ఏప్రిల్ 3) 1995 జూన్ 4) 1995 ఏప్రిల్

**74.** అప్పికో పర్యావరణ ఉద్యమం ఏ రాష్ట్రానికి చెందినది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) రాజస్థాన్ 3) ఆంధ్రప్రదేశ్ 4) కర్ణాటక

**75.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) యూఎన్‌వో 2000 సెప్టెంబరులో 8 మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్‌ను ప్రకటించింది.

బి) యూఎన్‌వో న్యూయార్క్‌లో 2015 సెప్టెంబరులో 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రకటించింది.

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి సరైనవి 4) ఏదీకాదు

## పార్టు - బి

**76.** బౌద్ధమత గ్రంథాలను ఏమని పిలుస్తారు?

1) త్రిరత్నాలు 2) త్రిపీటకాలు 3) పంచవ్రతాలు 4) ఆర్య సత్యాలు

**77.** గాంధార శిల్పకళ ఎవరి కాలంలో అభివృద్ధి చెందింది?

1) అశోకుడు 2) అజాత శత్రువు 3) కనిష్కుడు 4) హర్షుడు

**78.** రాజతరంగిణి గ్రంథాన్ని ఎవరు రాశారు?

1) కల్హణుడు 2) బిల్హణుడు 3) హర్షుడు 4) శ్రీహర్షుడు

**79.** కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని పూర్తి చేసినవారు?

1) కుతుబుద్దీన్ ఐబక్ 2) అల్లావుద్దీన్ ఖిల్జీ 3) ఫిరోజ్‌షా తుగ్లక్ 4) ఇల్‌టుట్‌మిష్

**80.** 1857 తిరుగుబాటులో పాల్గొన్న మొగల్ చక్రవర్తి?

1) నిజాం షా 2) మహ్మద్‌షా

3) రెండో అక్బర్ 4) రెండో బహదూర్‌షా జాఫర్

**81.** ఆంధ్రాలో వందేమాతరం ఉద్యమానికి నాయకుడు?

1) గాడిచర్ల హరిసర్వోత్తమరావు 2) కొండా వెంకటప్పయ్య

3) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 4) బిపిన్ చంద్రపాల్

**82.** స్థానిక స్వపరిపాలనా పితామహుడు?

1) లార్డ్ కర్జన్ 2) లార్డ్ రిప్పన్ 3) లార్డ్ వెల్లస్లీ 4) కారన్‌వాలీస్

**83.** భారత జాతీయ సైన్యాన్ని ఎవరు స్థాపించారు?

1) సుభాష్ చంద్రబోస్ 2) రాస్ బిహారీబోస్

3) రాస్ బిహారీ ఘోష్ 4) కెప్టెన్ మోహన్‌సింగ్

**84.** కింది అంశాల సరైన క్రమాన్ని గుర్తించండి.

ఎ) స్వరాజ్య పార్టీ ఏర్పాటు బి) జలియన్‌వాలాబాగ్ దురంతం

సి) ఖిలాఫత్ ఉద్యమం డి) రౌలత్ చట్టం

1) ఎ, సి, డి, బి 2) డి, బి, సి, ఎ 3) ఎ, బి, సి, డి 4) డి, సి, బి, ఎ

**85.** అలీఘర్ ఉద్యమాన్ని ప్రారంభించినవారు?

1) అలీ సోదరులు 2) ఫిరోజ్‌షా మెహతా

3) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ 4) షరియతుల్లా

**86.** 1946 డిసెంబరు 9న న్యూదిల్లీలో జరిగిన రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడిగా వ్యవహరించినవారు?

1) డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ 2) డాక్టర్ సచ్చిదానంద సిన్హా

3) వి.టి. కృష్ణమాచారి 4) హెచ్.సి. ముఖర్జీ

**87.** రాజ్యాంగ ప్రవేశికను సవరించి 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సామ్యవాద, లౌకిక, సమగ్రత అనే పదాలను చేర్చిన ప్రధాని ఎవరు?

1) ఇందిరా గాంధీ 2) మొరార్జీ దేశాయ్ 3) రాజీవ్ గాంధీ 4) చరణ్ సింగ్

**88.** పార్లమెంటు సమావేశాలు అందుబాటులో లేనప్పుడు దేశ శ్రేయస్సు కోసం ఆర్టికల్ 123 ద్వారా రాష్ట్రపతి జారీచేసే ఆదేశాన్ని ఏమంటారు?

1) ఆజ్ఞ 2) రిట్

3) ఆర్డినెన్స్ 4) అత్యవసర ప్రకటన

**89.** ప్రధాని నాయకత్వంలోని కేంద్రమంత్రి మండలి ఎవరికి సమష్టి బాధ్యత వహించాలి?

1) రాష్ట్రపతి 2) లోక్‌సభ 3) రాజ్యసభ 4) సుప్రీంకోర్టు

**90.** లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన స్థానాలకు సంబంధించి సరికానిది?

1) ఆంధ్రప్రదేశ్ - 25 2) రాజస్థాన్ - 25 3) ఉత్తర్ ప్రదేశ్ - 80 4) సిక్కిం - 2

**91.** గవర్నర్ పదవికి సంబంధించి సరికానిది?

1) గవర్నర్ నియామకానికి ఉండాల్సిన కనీస వయసు 35 సంవత్సరాలు

2) గవర్నర్ పదవీకాలం రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకే

3) గవర్నర్ ప్రమాణస్వీకారం రాష్ట్రపతి సమక్షంలో జరుగుతుంది

4) రాష్ట్ర అసంఘటిత నిధి గవర్నర్ నియంత్రణలో ఉంటుంది

**92.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫార్సు చేసిన 3 అంచెల పంచాయతీరాజ్ విధానంలో లేనిది?

1) మొదటి అంచె - గ్రామ పంచాయతీ

2) రెండో అంచె - మండల పరిషత్

3) రెండో అంచె - పంచాయతీ సమితి

4) మూడో అంచె - జిల్లా పరిషత్

**93.** పి.వి. నరసింహారావు ప్రభుత్వ కాలంలో పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రతను కల్పించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ఎప్పటి నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది?

1) 1993, ఏప్రిల్ 24 2) 1993, అక్టోబరు 2

3) 1993 జూన్ 1 4) 1993, ఏప్రిల్ 14

**94.** ఆంధ్రప్రదేశ్‌లో సర్పంచ్ పదవికి ఎప్పటి నుంచి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నిక జరుగుతోంది?

1) 1979 2) 1981 3) 1983 4) 1994

**95.** ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ చట్టం - 1994 ప్రకారం ఒక సంవత్సరంలో గ్రామసభ సమావేశాలను కనీసం ఎన్నిసార్లు నిర్వహించకపోతే సర్పంచ్ తన పదవిని కోల్పోతారు?

1) 2 2) 3 3) 5 4) 6

**96.** మన దేశాభివృద్ధికి ప్రణాళికలు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) మహలనోబిస్

3) మోక్షగుండం విశ్వేశ్వరయ్య 4) సర్వేపల్లి రాధాకృష్ణన్

**97.** మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం?

1) గ్రామీణాభివృద్ధి 2) వ్యవసాయాభివృద్ధి 3) పారిశ్రామికాభివృద్ధి 4) మానవ వనరుల అభివృద్ధి

**98.** రాష్ట్ర ప్రణాళికా సంఘం ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

1) రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి 2) రాష్ట్ర ప్రణాళికా మంత్రి

3) ప్రధానమంత్రి 4) ముఖ్యమంత్రి

**99.** ప్రస్తుత ఆంధ్ర ప్రాంతానికి మొదటి ప్రణాళికా కాలం (1951 - 56)లో కేటాయించిన నిధులు? (రూ. కోట్లలో)

1) 64.23 2) 74.32 3) 96.78 4) 95.34

**100.** మన రాష్ట్రంలో అన్ని ప్రణాళికల్లో సగటున 5% లోపు నిధులు ఏ రంగాలకు కేటాయించారు?

1) రవాణా, కమ్యూనికేషన్ 2) పరిశ్రమలు, గనులు

3) విద్యుత్ 4) గ్రామీణాభివృద్ధి

**101.** 2018 - 19 సంవత్సరానికి మన రాష్ట్ర స్థూల దేశీయ ఆదాయం ప్రస్తుత ధరల్లో? (రూ. కోట్లలో)

1) 9,55,002 2) 7,45,200 3) 9,33,402 4) 8,90,402

**102.** నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఆహార పంటల కింద సాగులో ఉన్న భూపరిమాణం? (లక్షల హెక్టార్లలో)

1) 40.26 2) 42.06 3) 50.06 4) 40.62

**103.** పట్టు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

1) 1 2) 2 3) 3 4) 4

**104.** ప్రస్తుత ప్రభుత్వం వచ్చే అయిదేళ్లలో ఎన్ని గృహాలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది?

1) 35 లక్షలు 2) 15 లక్షలు 3) 45 లక్షలు 4) 25 లక్షలు

**105.** నూతన ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ఎప్పుడు ప్రవేశపెట్టింది?

1) 2019 జులై 1 2) 2019 జులై 22 3) 2019 జులై 12 4) 2019 జులై 15

**106.** వర్ణాశ్రమ ధర్మాల్లో చివరిది?

1) బ్రహ్మచర్యం 2) గృహస్థం 3) వానప్రస్థం 4) సన్యాసం

**107.** ఏ కులస్థులు ఆ కులస్థులనే వివాహం చేసుకునే పద్ధతిని ఏమంటారు?

1) బహిర్ వివాహం 2) అంతర్ వివాహం 3) రెండూ 4) ఏదీకాదు

**108.** 'స్వభావంలో మనిషి ఒక సామాజిక జంతువు' అని పేర్కొన్నవారు?

1) సోక్రటీస్ 2) ప్లేటో 3) అరిస్టాటిల్ 4) జి.పి. మర్డాక్

**109.** మనిషికి సంతానోత్పత్తి శక్తి కంటే ఆహారోత్పత్తి శక్తి తక్కువని, అధిక జనాభా వల్ల సమస్యలు ఉంటాయని ఎవరు పేర్కొన్నారు?

1) మాల్థస్ 2) గాడ్విన్ 3) జాన్ గ్రాంట్ 4) విలియం పెట్టీ

**110.** భారతదేశంలో అతి ప్రాచీన కాలం నుంచి నివసిస్తున్న మొదటి జాతి?

1) ప్రోటో ఆస్ట్రలాయిడ్ 2) మంగోలాయిడ్ 3) మెడిటేరియన్ 4) నీగ్రిటో

**111.** రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో ఏదైనా కులం/తెగను షెడ్యూల్డ్ కులం/తెగగా పరిగణించే అంశాలను ఎవరు నిర్ణయిస్తారు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్ర గవర్నర్ 3) రాష్ట్రపతి 4) ఉపరాష్ట్రపతి

**112.** ప్రస్తుతం భారత ప్రభుత్వం మతపరమైన మైనారిటీలుగా ఎవరిని గుర్తించింది?

1) ముస్లింలు, సిక్కులు 2) క్రైస్తవులు, బౌద్ధులు

3) జోరాస్ట్రియన్‌లు (పార్శీలు), జైనులు 4) వీరందరూ

**113.** పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1955 2) 1976 3) 1984 4) 1996

**114.** ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభలో రిజర్వేషన్ల గురించి భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో పేర్కొన్నారు?

1) ఆర్టికల్ 330 2) ఆర్టికల్ 331 3) ఆర్టికల్ 332 4) ఆర్టికల్ 333

**115.** జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఏర్పాటును తెలిపే రాజ్యాంగ ప్రకరణ?

1) ఆర్టికల్ 335 A 2) ఆర్టికల్ 336 A

3) ఆర్టికల్ 337A 4) ఆర్టికల్ 338 A

**116.** కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ ఏ దీవిని ఐలండ్ ప్రొటెక్షన్ జోన్ (IPZ) - 2019 గా గుర్తించింది?

1) అండమాన్ - నికోబార్ 2) ముజులీ దీవి

3) భవానీ దీవి 4) వర్లీ దీవి

**117.** భారత తీర ప్రాంతాల్లో అత్యధిక తుపాన్‌లకు గురయ్యే ప్రాంతం?

1) పశ్చిమ్ బంగ 2) ఆంధ్రప్రదేశ్ 3) గుజరాత్ 4) ఒడిశా

**118.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లా అత్యధిక జిల్లాలతో సరిహద్దును కలిగి ఉంది?

1) ప్రకాశం 2) కడప 3) కర్నూలు 4) చిత్తూరు

**119.** కిందివాటిలో భిన్నమైంది?

1) గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాల రాగి నిక్షేపాలకు ప్రసిద్ధి.

2) మైకా ఉత్పత్తి, నిల్వల్లో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉంది.

3) ప్రకాశం జిల్లా మార్కాపురం గ్రానైట్‌కు ప్రసిద్ధి.

4) ఇనుము ఉత్పత్తిలో అనంతపురం ప్రథమ స్థానంలో ఉంది.

**120.** కిందివాటిలో భిన్నమైంది?

1) చెరకు పరిశోధనా కేంద్రం - అనకాపల్లి (విశాఖపట్నం జిల్లా)

2) మిరప పరిశోధనా కేంద్రం - లాం (గుంటూరు)

3) అరటి పరిశోధనా కేంద్రం - అంబాజీపేట (తూ.గో)

4) పత్తి పరిశోధనా కేంద్రం - నంద్యాల (కర్నూలు)

**121.** కిందివాటిలో కృష్ణానదిపై లేని ప్రాజెక్టు?

1) తెలుగు గంగా 2) హంద్రీ నీవా సుజల స్రవంతి

3) ఏలేరు రిజర్వాయర్ 4) గాలేరు - నగరి స్రవంతి ప్రాజెక్టు

**122.** కిందివాటిలో హరిత విప్లవానికి సంబంధించని పంట?

1) గోధుమ 2) పప్పుధాన్యాలు 3) వరి 4) మొక్కజొన్న

**123.** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక, అత్యల్ప అక్షరాస్యతలు గల జిల్లాలు వరుసగా

1) పశ్చిమ గోదావరి, విజయనగరం 2) తూర్పు గోదావరి, విజయనగరం

3) కృష్ణా, శ్రీకాకుళం 4) గుంటూరు, అనంతపురం

**124.** కిందివాటిలో బంగ్లాదేశ్‌తో భూసరిహద్దును పంచుకోని రాష్ట్రం?

1) నాగాలాండ్ 2) పశ్చిమ్ బంగ 3) అసోం 4) మేఘాలయ

**125.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1) రాడ్‌క్లిఫ్ రేఖ - భారత్, పాకిస్థాన్ 2) మెక్ మోహన్‌రేఖ - భారత్, చైనా

3) డ్యూరాండ్ రేఖ - భారత్, బంగ్లాదేశ్ 4) లైన్ ఆఫ్ కంట్రోల్ - భారత్, పాకిస్థాన్

**126.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత దేని కోసం కె.సి.శివరామకృష్ణన్ కమిటీని నియమించారు?

1) ఉద్యోగుల విభజన 2) ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు

3) నూతన రాజధాని ఏర్పాటు 4) గోదావరి నదిపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి

**127.** 2010 ఫిబ్రవరి 3న ఆంధ్రప్రదేశ్ అధ్యయనం కోసం కేంద్రం ప్రభుత్వం నియమించిన కమిటీ?

1) వి.కె. దుగ్గల్ 2) రణబీర్ కౌర్ 3) శ్రీకృష్ణ 4) కమలనాథన్

**128.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత రాష్ట్ర అధికారిక పక్షి, పుష్పం?

1) రామచిలుక, కలువ పువ్వు 2) పాలపిట్ట, కలువ పువ్వు

3) పాలపిట్ట, మల్లెపువ్వు 4) రామచిలుక, మల్లెపువ్వు

**129.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 మొదటి షెడ్యూల్‌లో ఏ అంశాన్ని పొందుపరిచారు?

1) రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2) శాసనసభ సభ్యుల జాబితా

3) శాసన మండలి సభ్యుల జాబితా 4) అసెంబ్లీ నియోజక వర్గాల విభజన

**130.** పోలవరాన్ని నీటిపారుదల, జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో పేర్కొన్న సెక్షన్?

1) సెక్షన్ - 84 2) సెక్షన్ - 85 3) సెక్షన్ - 90 4) సెక్షన్ - 91

**131.** 13వ షెడ్యూల్‌లో పొందుపరిచిన మౌలిక వసతులకు అనుగుణంగా వైజాగ్ - చెన్నై కారిడార్‌ను దేని తరహాలో అభివృద్ధి చేస్తారు?

1) హైదరాబాద్ - బెంగళూరు 2) దిల్లీ - ముంబయి

3) ముంబయి - అహ్మదాబాద్ 4) దిల్లీ - కోల్‌కతా

**132.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం XIవ భాగంలో అందరికీ సమాన విద్యావకాశాలు అనే పేరును ఉన్నత విద్య యొక్క ఏ సెక్షన్‌లో పేర్కొన్నారు?

1) సెక్షన్ - 92 2) సెక్షన్ - 93 3) సెక్షన్ - 94 4) సెక్షన్ - 95

**133.** కిందివాటిలో సరైనవి?

ఎ) ప్రస్తుత ఏపీసీఆర్‌డీఏ ఛైర్మన్ ఆళ్ల రామకృష్ణా రెడ్డి

బి) అమరావతి రాజధాని నోటిఫైడ్ ప్రాంతం 217.23 చ.కి.మీ.

1) ఎ సరైంది 2) బి సరైంది

3) ఎ, బి రెండూ సరైనవి 4) ఏదీకాదు

**134.** గ్రామ, వార్డు వాలంటీర్లకు సంబంధించి సరికానిది?

1) ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్ ఉంటారు.

2) ప్రతి 100 కుటుంబాలకు ఒక వార్డు వాలంటీర్ ఉంటారు.

3) గ్రామ వాలంటీర్ గౌరవ వేతనం నెలకు రూ.5000.

4) వార్డు వాలంటీర్ గౌరవ వేతనం నెలకు రూ.7500.

**135.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1992 2) 1993 3) 1994 4) 1995

**136.** వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా ప్రతి వార్డు సచివాలయంలో ఎంతమంది వార్డు కార్యదర్శులు విధులు నిర్వహిస్తారు?

1) 6 2) 8 3) 10 4) 12

**137.** నూతన ప్రభుత్వం సామాజిక భద్రతా పింఛను పథకాన్ని ఏ పేరుతో అమలుచేస్తోంది?

1) వైఎస్ఆర్ పెన్షన్ కానుక 2) వైఎస్ఆర్ ఆసరా

3) వైఎస్ఆర్ భరోసా 4) వైఎస్ఆర్ అభయహస్తం

**138.** వృద్ధాప్య పెన్షన్ కింద రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది?

1) రూ. 1000 2) రూ. 1750 3) రూ. 2000 4) రూ. 2250

**139.** వైఎస్ఆర్ కల్యాణ కానుక కింద ఇచ్చే ఆర్థిక సహాయం పెంచడంలో రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనలకు సంబంధించి సరైంది?

1) వెనుకబడిన తరగతులకు రూ. 35,000 నుంచి రూ. 50,000 కు పెంపు

2) షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రూ. 50000 నుంచి రూ. 1,00,000 కు పెంపు

3) అల్పసంఖ్యాక వర్గాలకు రూ. 50,000 నుంచి రూ. 1,00,000 కు పెంపు

4) పైవన్నీ

**140.** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు అనారోగ్యం లేదా ప్రమాదవశాత్తు అకాలమరణానికి గురైనప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ఏ పథకాన్ని అమలుచేస్తోంది?

1) వైఎస్ఆర్ ఆసరా 2) వైఎస్ఆర్ చేయూత

3) వైఎస్ఆర్ అభయం 4) పీఎంజేజేవై - వైఎస్ఆర్ బీమా

**141.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన శాఖలన్నింటిలోని కార్పొరేషన్లు/ఏజెన్సీలు/బాడీలు/బోర్డులు/సొసైటీలు/కమిటీలలో గల అన్నిరకాల నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఎంత శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని రాష్ట్రప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది?

1) 33 శాతం 2) 45 శాతం 3) 50 శాతం 4) 55 శాతం

**142.** రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద లబ్ధి పొందడానికి అర్హులైనవారు?

1) ప్రాధాన్యతా కుటుంబాలు (BPL కుటుంబాలు)

2) అన్నపూర్ణ పథకం లబ్ధిదారులు

3) అంత్యోదయ అన్నయోజన (AAY) పథకం లబ్ధిదారులు

4) పై అందరూ

**143.** నూతన ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల (ముందస్తు న్యాయ సమీక్ష ద్వారా పారదర్శకత) చట్టం - 2019' ని ఏ లక్ష్యంతో తీసుకువస్తోంది?

1) జ్యుడీషియల్ ప్రివ్యూ కమిషన్ ఏర్పాటు

2) పారదర్శకతతో వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి

3) రాష్ట్రంలో మౌలిక సదుపాయాల బిడ్డింగ్ ప్రక్రియలో న్యాయపరమైన ముందస్తు సమీక్ష ద్వారా పారదర్శకతను తీసుకురావడం

4) అన్నీ

**144.** 2019 మార్చి నాటికి రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి సరైంది?

1) గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం స్వయం సహాయక సంఘాలు సుమారు 22.64 లక్షలు ఉన్నాయి.

2) పట్టణ ప్రాంతాల్లో మొత్తం స్వయం సహాయక సంఘాలు సుమారు 7.46 లక్షలు ఉన్నాయి.

3) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్ని స్వయం సహాయక సంఘాల కింద సుమారు 99 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

4) పైవన్నీ

**145.** రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకాన్ని ఎవరికి ఆర్థిక మద్దతు కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేయనుంది?

1) వెనుకబడిన తరగతులు, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు

2) షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలు

3) షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళలు

4) పై అందరికీ

**146.** ప్రస్తుతం రాష్ట్రంలో చేతివృత్తుల సమాజాల సంక్షేమం కోసం ఎన్ని సహకార కార్పొరేషన్‌లను ఏర్పాటు చేశారు?

1) 9 2) 10 3) 11 4) 12

**147.** స్వయం సహాయక బృందాలు నడిపే పరిశ్రమలు లాభాలను పెంపొందించుకోవడం, చెల్లింపులను మెరుగుపరచడం కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల వల్ల పట్టణ పేదలపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి వడ్డీలేని రుణాల పథకం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 2012 జనవరి 1 2) 2012 జూన్ 1

3) 2012 అక్టోబరు 1 4) 2012 డిసెంబరు 1

**148.** నవరత్నాలు అమల్లో భాగంగా 'వైఎస్ఆర్ ఆసరా' ద్వారా 2019 ఏప్రిల్ 11 వరకు స్వయం సహాయక బృందాల మహిళల ఖాతాల్లో బకాయిలుగా మిగిలిన ఎంత రుణ మొత్తాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభించి నాలుగు వాయిదాల్లో రీయింబర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?

1) రూ. 25,168 కోట్లు 2) రూ. 26,168 కోట్లు

3) రూ. 27,168 కోట్లు 4) రూ. 28,168 కోట్లు

**149.** ప్రధానమంత్రి ముద్రా యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014 2) 2015 3) 2016 4) 2017

**150.** డ్వాక్రా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1981 2) 1982 3) 1983 4) 1984

**సమాధానాలు**

1-3; 2-4; 3-3; 4-2; 5-3; 6-1; 7-3; 8-3; 9-1; 10-2; 11-4; 12-1; 13-1; 14-2; 15-3; 16-3; 17-3; 18-3; 19-1; 20-3; 21-3; 22-2; 23-1; 24-1; 25-4; 26-1; 27-2; 28-2; 29-3; 30-1; 31-3; 32-3; 33-1; 34-3; 35-2; 36-3; 37-3; 38-3; 39-1; 40-3; 41-1; 42-4; 43-4; 44-4; 45-3; 46-1; 47-3; 48-3; 49-1; 50-2; 51-4; 52-4; 53-1; 54-3; 55-3; 56-2; 57-3; 58-2; 59-2; 60-3; 61-1; 62-4; 63-2; 64-1; 65-3; 66-1; 67-2; 68-2; 69-4; 70-2; 71-2; 72-3; 73-1; 74-4; 75-3; 76-2; 77-3; 78-1; 79-4; 80-4; 81-1; 82-2; 83-4; 84-2; 85-3; 86-2; 87-1; 88-3; 89-2; 90-4; 91-3; 92-2; 93-1; 94-2; 95-1; 96-3; 97-2; 98-4; 99-1; 100-2; 101-3; 102-1; 103-2; 104-4; 105-3; 106-4; 107-2; 108-3; 109-1; 110-4; 111-3; 112-4; 113-2; 114-1; 115-4; 116-1; 117-4; 118-2; 119-3; 120-3; 121-3; 122-2; 123-2; 124-1; 125-3; 126-3; 127-3; 128-4; 129-1; 130-3; 131-2; 132-4; 133-3; 134-4; 135-3; 136-3; 137-1; 138-4; 139-4; 140-4; 141-3; 142-4; 143-4; 144-4; 145-4; 146-3; 147-1; 148-3; 149-2; 150-2.

**(ఈ మోడల్ పేపర్‌ను సబ్జెక్ట్ నిపుణుల బృందం రూపొందించింది.)**